www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శనివారం, 20 జూలై 2024 పేజీలు : 4

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- దోమల వ్యాప్తిని నివారించేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎం.హెచ్.ఓ ఎల్.భాస్కర్



వివరాలు 2లో



# ఆయిల్ పామ్ పంట సాగు దిశగా.. రైతులను ప్రోత్సహించాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- పెద్దపల్లి జిల్లాలో ఆయిల్ పామ్ సాగు 10 వేల ఎకరాలకు విస్తరించాలి
- ఆయిల్ పామ్ సాగు ప్రయోజనాలపై ప్రజా ప్రతినిధులు విస్తృతంగా ప్రచారం చేయాలి
- 170 కోట్లతో ఫ్యాక్టరీ ఏర్పాటు ద్వారా ప్రత్యక్షంగా 200 మందికి, పరోక్షంగా 500 మందికి ఉపాధి కల్పన
- టెయిల్ ఎండ్ ప్రాంత సాగు నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి పత్తిపాక రిజర్వాయర్ సర్వే నిర్వహణ
- కొలనూరులోని పీ.హెచ్.సీ, ఓదెల- కొలనూరు రోడ్డు ప్రారంభించి, కాల్వ శ్రీరాంపూర్‌లోని పెద్దరాతుపల్లి గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి

**పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్:** ఆయిల్ పామ్ పంట సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పెద్దపల్లి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణా రావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఓదెల మండలం కొలనూరు గ్రామం చేరుకున్న మిగతా 2 లో..



2లో..

## విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి

# ఎందాకైనా వెళ్తా..

- పదవులు శాశ్వతం కాదు... దక్కిన పదవికి వన్నె తెచ్చినప్పుడే గుర్తింపు
- కార్మిక నేతగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎదిగేందుకు వెన్నంటి ఉన్న ఉద్యోగులకు ,నాయకులకు కృతజ్ఞతలు
- ఆనాడు కార్మికులకు అండగా ఉన్నది మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాత్రమే, ఆయనకు ఉద్యోగుల సమస్యలు తెలుసు
- తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం ఇక ఇండిపెండెంట్ గా ఉద్యోగుల హక్కులు సాధిస్తుంది
- విద్యుత్ ఉద్యోగుల హక్కు ఈపీఎఫ్ టు జిపిఎఫ్ సాధిస్తాం...
- ఉద్యోగులను విస్మరించిన ప్రభుత్వాన్ని ప్రజలు ,ఉద్యోగులు ఇంటికి పంపించేశారు...
- నన్ను కన్న తల్లిదండ్రుల, నా వెన్నంటే ఉన్న నా భార్య రుణం తీర్చుకోలేనిది : చారుగుండ్ల రమేష్
- టిఆర్.వికే.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన చారుగుండ్ల రమేష్‌ను ఘనంగా సన్మానించిన ఉద్యోగులు

విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎందాకైనా వెళ్తానని ,ఉద్యోగుల అభ్యున్నతి కోసం వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తానని తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ స్పష్టం చేశారు. తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన చారుగుండ్ల రమేష్ కు 5,6,7 దశల కార్మిక నేతలు,ఉద్యోగులు సన్మాన సభ ఏర్పాటు చేసి చారుగుండ్ల ను ఘనంగా సన్మానించి ,ఆయన జన్మదినం సందర్భంగా కేక్ కోసి చారుగుండ్ల కు శుభాకాంక్షలు తెలిపారు. సన్మాన కార్యక్రమానికి ముందు ర్యాలీగా వెళ్లి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి చారుగుండ్ల రమేష్ ఘననివాళులర్పించారు.

భద్రాద్రి జిల్లా/ పాల్వంచ / అక్షరం న్యూస్

## ఆదివాసి సంస్కృతిని కాపాడుతూనే

# ఆర్థికంగా ఎదగాలి

**ఐటిడిఏ పిఓ రాహుల్**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్షరం న్యూస్ :** ఆదివాసి గిరిజన మహిళలు వారి సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా వివిధ కళాకృతులు మరియు పౌష్టికరమైన తినుబండారాలు తయారు చేసిన వాటిని అమ్మకాలు జరిపి ఆర్థికంగా బలోపేతం కావడానికి సహకరించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు గిరిజన భవనంలో ట్రై ఫీడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ కళాకృతుల స్టాళ్లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన వివిధ కళాకృతులు భద్రాచలానికి వీఐపీలు సందర్శించినప్పుడే ఇవ్వడం జరుగుతుందని, అలా కాకుండా వీరు తయారు చేసిన ప్రతి వస్తువు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేలా మార్కెటింగ్ చేయడం వలన ఈ మహిళలు ఆర్థికంగా బలపడడమే కాక ఆదివాసీల సాంస్కృతి సాంప్రదాయాలు మిగతా 2 లో..

# విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎందాకైనా వెళ్తా

(మొదటి పేజీ తరువాయి)







ఈసందర్భంగా కెటిపిఎస్ కాలనీ లోని టిఆర్ వికెఎస్ కార్మిక సంఘం భవనం ముందు ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ మాట్లాడుతూ తనకు చిన్నప్పుడే తల్లిదండ్రులు దూరమయ్యారని ,వారి అడుగుజాడల్లో నడుస్తూ ఇంతలా ఎదిగానని, సుజాతనగర్ నుంచి ప్రారంభమైన నా జీవితం ఒక కాంట్రాక్టు కార్మికుడిగా మొదలైన నా పోరాటం , కాంట్రాక్టు కార్మికులకు పర్మినెంట్ అయ్యే వరకు పోరాటాలు చేశానని ,కాంట్రాక్టు కార్మిక నేతగా మొదలైన నా ప్రస్థానంలో రాష్ట్ర ప్రధాన కార్య దర్శిగా ఎదిగేం దుకు వెన్నంటి ఉన్న ఉద్యోగులకు ,నాయకుల కు శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఆనాడు కార్మికులకు అండగా ఉన్నది మనసున్న మా రాజు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆనాడు ఎన్నికల్లో వెన్ను తట్టి ప్రోత్సహించడం వల్లే కార్మిక సంఘం విజయాలు సాధించిందని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఉద్యోగుల సమస్యలు తెలుసునని ,ఆయన తో మాట్లాడి సమస్యలను పరిష్కరించుకుందామని అన్నారు.

తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం ఇక ఇండిపెండెంట్ గా ఉద్యోగుల హక్కులు సాధిస్తుందని, విద్యుత్ కార్మికుల సమస్యలను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని, ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా పక్కన పెట్టడం వల్లే ,ఈ రోజు బీఆర్ఎస్ ను ఉద్యోగులు ,ప్రజలు ఇంటికి పంపించేశారని, ఇక ఇండిపెండెంట్ కార్మిక సంఘం టిఆర్. వీకే.ఎస్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం అన్ని రాజకీయాలను కలిసి హక్కులు సాధించడంలో వెనకాడాబోధని స్పష్టం చేశారు. విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల , ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించెదుకు అహర్నిశలు కృషి చేస్తానని, ఈపీఎఫ్ టు జిపిఎఫ్ సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

నన్ను కన్న తల్లిదండ్రుల, నా వెన్నంటే ఉన్న నా భార్య రుణం తీర్చుకోలేనిదని ,నన్ను ఇంతలా ఎదిగేందుకు వెన్నంటి ఉన్న ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవులు శాశ్వతం కాదని పదవి లో ఉన్నప్పుడు ఉద్యోగుల ,కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేసినప్పుడే మంచి గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో టిఆర్. వీకే. ఎస్ నాయకులు తోట కోటేశ్వరావు, ముత్యాల రాంబాబు, ఎండి అమీన్, ఎస్కే. సాదిక్ పాషా,ఎండి సాజిత్, రాంబాబు, ఆర్ శ్రీనివాసరావు, పచ్చ కోలింగం, చల్ల పరమేష్, రవి కుమార్ యాదవ్, సుభాని, పప్పు, విజయ శంకర్, రవికుమార్, వేమారెడ్డి, ధర్మపురి నాగేశ్వరరావు, నారదాసు వెంకటేశ్వర్లు ,వెంకీ, సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ పటాన్ ఖాన్, ఖమ్మం శీను, ధర్మారం నాగేశ్వరరావు, బుద్ధి మహేందర్, రామారావు, ఎస్కే మల్సూర్ తదితర 5,6,7 దశల ఉద్యోగులు ,బిటిపిఎస్ ఉద్యోగులు ,ఆర్టిజన్ కార్మికులు అభిమానులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**భద్రాద్రి జిల్లా /పాల్వంచ / అక్షరం న్యూస్:** సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.ఎల్.భాస్కర్ ఆదేశించారు. శుక్రవారం పాల్వంచ మండలం ఉల్వనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎం.హెచ్.ఓ భాస్కర్ నాయక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్యం పై వాకబు చేశారు. ఈసందర్భంగా ఆయన అక్కడి వైద్యులకు పలు సూచనలు చేశారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించేలా గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని , వైద్య ,ఆరోగ్య శాఖ చే రాష్ట్రంలో అములు చేసే అన్ని ఆరోగ్య కార్యక్రమాలను 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఆయన వెంట మెడికల్ అధికారి. తేజ శ్రీ, పాయం శ్రీను డిపి.ఎం.ఓ తదితర వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసి సంస్కృతిని కాపాడుతూనే ఆర్థికంగా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)

పేరు ప్రతిష్టలు అన్ని రాష్ట్రాలకు విస్తరిస్తుందని అన్నారు. త్వరలో ఈ మ్యూజియంలో తయారు చేసిన వస్తువులు మరియు వివిధ గిరిజన తెగలు తయారుచేసిన వస్తువులను సేకరించి తెలంగాణ సెక్రటేరియట్ విఐపి లకు పంపించి వీరి యొక్క సాంప్రదాయాన్ని అందరికీ తెలిసేలా చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం వీరు తయారు చేసిన ఇతర వస్తువులను ట్రై ఫీడ్ సంస్థ వారు జాగ్రత్తగా పరిశీలించి వాటికి సరియైన ధర నిర్ణయించి కొనుగోలు చేయాలని, మునుముందు ఇంకా వేరే రకమైన వస్తువులు తయారు చేయడానికి వీరికి ప్రత్యేకంగా శిక్షణ అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ జనరల్ డేవిడ్ రాజ్, ట్రై ఫీడ్ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ శంక, విశ్వ సురేష్ బాబు, డి ఎం జిసిసి దావూద్ పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ సంబరాలు



**ఖమ్మం/ తల్లాడ జూలై 19 (అక్షరంన్యూస్):** కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో రైతు రుణమాఫీ సందర్భంగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ, ఊరేగింపు సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రాం రెడ్డి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్లు రూపాయలు అప్పుతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం సహాయం చేయకపోయినప్పటికీ, సొంతంగా నిధులు సమకూర్చి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పటికీ కేవలం లక్ష రూపాయలు రుణమాఫీ ప్రకటించినప్పటికీ, నెరవేర్చలేకపోయిందని, ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కేవలం ఎనిమిది నెలలు అయినప్పటికీ ఇచ్చిన మాటకు 2 లక్షల రైతుల రుణమాఫీ చేయడం జరిగిందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయణ గుజ్జర్లపూడి రాంబాబు, ఎంపీపీ బానోత్ సునీత, ఎంపీటీసీలు నల్ల మోతు లక్ష్మయ్య, గబ్రు నాయక్, సునీత,ఎమ్మార్వో సుధాకర్, ఏవో తారాదేవి, ఏఈఓ మున్ని, సీఈవో ముత్తయ్య,నాగయ్య, షేక్ ఫతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్, ధరావత్ అనురాధ, చల్ల మల్లయ్య, దేవండ్ల రామకృష్ణ, ఇమ్మడి రామనాథం, కొమ్మినేని శ్రీను విట్ట శ్రీను, మాలోత్ బావ్ సింగ్, గుగులోతు చింటూ, అజ్మీర రాందాస్, కోలా వెంకటేశ్వర్లు బండి లక్ష్మీ నర్సు, దేరంగుల తిరపయ్య, బద్దల శేఖర్, దుద్దుకూరి నాగేశ్వరరావు జలగం శ్రీను దొడ్డ వేణు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, రబ్బానీ పాషా, ధరావతులాలు, శీలం పుల్లయ్య బండి ఉపేందర్, మేకల లక్ష్మీనారాయణ, పాటిబండ్ల ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రుల పర్యటనలో జేబు దొంగలు

**... లబోదిబోమంటున్న బాధితులు**



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూలై 19 అక్షరం న్యూస్ :** మండలంలోని పెద్దరాత్ పల్లి గ్రామం ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ భూమి పూజ కార్యక్రమం లో పాల్గొని అనంతరం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో సమావేశం ఏర్పాటు చేయగా, సమావేశం అనంతరం భోజన సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలు భోజనం చేస్తుండగా కార్యకర్తల పాయింట్ జేబులు నుండి అపరిచిత దొంగలు డబ్బులు కొట్టేసినట్లు బాధితులు ఫంక్షనల్లో మాట్లాడుకుంటున్నారు. బాధితులు ఒకరు తర్వాత ఒకరు బయటికి వస్తున్నారు. ఓ గ్రామానికి చెందిన ఒకరి 25000, మరియొకరి 15,900, మరో బాధితుని 3000 రూపాయలు పోయినట్లు వారు చర్చించుకుంటున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే బాధితులు ఇంకా ఎంతమంది బయటకు వస్తారో వేచి చూడాలి

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం



**అక్షరంన్యూస్, దమ్మాయిగూడ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దమ్మాయిగూడ మున్సిపల్ ఛైర్పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. 'ఫ్రైడే డ్రైడే' కార్యక్రమంలో భాగంగా ఛైర్పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, కమిషనర్ రాజ మల్లయ్య, స్థానిక వార్డు కౌన్సిలర్ నాను నాయక్ ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ఆర్జీకే కాలనీలోని 1వ వార్డులో పరిసరాలను శుభ్రం చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. బస్తి దవాఖాన డాక్టర్ అలేఖ్య, విజయ రాణి, మున్సిపల్ సిబ్బంది మహిళా సంఘాల ఆధ్వర్యంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ 1వ వార్డులో వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొవాలని వారు సూచించారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగీ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహాల వద్ద పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని వివరించారు. అనంతరం మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ కూడా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, వార్డు ఆఫీసర్స్, బస్తి దవాఖాన డాక్టర్ అలేఖ్య , ఏఎన్ఎం విజయ రాణి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణ



**హనుమకొండ/భీమదేవరపల్లి/జులై 19(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మిశెట్టి కొమురయ్య సతీమణి బొమ్మిశెట్టి ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మిశెట్టి కొమురయ్యను పరామర్శించి ఓదార్చారు. అనంతరం పెద్ది వసంత మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు, కొమురయ్యకు అందించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, మాజీ మండలాధ్యక్షుడు ప్రకాష్, ఆదరి రవీందర్, శంకర్, సదానందం, వల్లెపు మహేందర్, వెంకన్న, సుధాకర్, ఐలయ్య, జంపయ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

# ఆయిల్ పామ్ పంట సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రులకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం 13 కోట్ల 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పెద్దపల్లి నుంచి ఓదెల వయా కొత్తపల్లి, కొలనూరు వరకు వెళ్ళే రోడ్డును, కోటి 56 లక్షల వ్యయంతో నిర్మించిన కొలనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రులు ప్రారంభించారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి గ్రామానికి చేరుకున్న మంత్రులు, అక్కడ తిరుమల ఆయిల్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారిచే 170 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయబోతున్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి మంత్రుల బృందం శంకుస్థాపన చేసి అనంతరం కాల్వ శ్రీరాంపూర్ రెడ్డి గార్డెన్స్ లో ఆయిల్ పామ్ రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు తమ అనుభవాలను మంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళారు. ఆయిల్ పామ్ సాగు అంతర్ పంటల సాగు, వాటితో వచ్చే ఆదాయం వంటి పలు అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన రైతు గత సంవత్సరం నుంచి 8 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నామని, సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా లిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ,లి తెలంగాణ రాష్ట్ర రైతాంగం తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. నీటి పారుదల, విద్యుత్ రంగం, ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.

రైతులకు రుణ మాఫీ చేయాలనే సంకల్పంతో రైతు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించి లక్ష రూపాయల వరకు రుణం ఉన్న రైతుల ఖాతాలలో మాఫీ సొమ్ము జమ చేశామని అన్నారు. పెద్దపెల్లి జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు ఇప్పటి వరకు 2500 ఎకరాల వరకు మాత్రమే జరిగిందని , ప్రస్తుత సంవత్సరం ఆయిల్ పామ్ విస్తీర్ణం 10 వేల ఎకరాలకు పెరగాలని, ఆసక్తి గల రైతులందరిని ఆయిల్ పామ్ దిశగా మళ్ళీంచాలని అన్నారు.

ఆయిల్ పామ్ పంట మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, రైతులు పొద్దు తిరుగుడు అంతర్ పంట క్రింద వేస్తే ఇదే కంపెనీ మద్దతు ధరపై కొనుగోలు చేస్తుందని మంత్రి తెలిపారు. వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ అధికారుల సూచనలు రైతులు పాటించాలని అన్నారు.

మనకు అందుబాటులో ఉన్న భూమి లోనే ఎక్కువ పంటలు పండించాలని, రైతులు పంట మార్పిడి విధానాన్ని అమలు చేయాలని ఆయన సూచించారు. మనకు అవసరమైన అన్ని రకాల నేలలు వాతావరణం, వనరులు అందుబాటులో ఉన్నాయని వీటిని వినియోగించుకొవాలని అన్నారు.

మన దేశానికి ఆయిల్ పామ్ 100 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం ఉందని, కానీ మన దగ్గర ప్రస్తుతం కేవలం 3 లక్షల 96 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే పండుతుందని, మిగిలినవి ఇండోనేషియా, మలేషియా వంటి విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని అన్నారు.





భారతదేశంలో అత్యధికంగా పామ్ ఆయిల్ పండిస్తున్నది తెలుగు రాష్ట్రాలు మాత్రమేనని, ప్రతి ఎకరానికి మూడు , నాలుగు సంవత్సరాల సమయానికి పామ్ ఆయిల్ రైతుకు 51 వేల వరకు సబ్సిడీ సొమ్ము ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలకు, మందులకు, డ్రిప్ ఏర్పాటుకు సైతం సబ్సిడీ అందజేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ, సహకారాలు వినియోగించుకుని ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని మంత్రి సూచించారు. తుఫాన్, కరువు వల్ల పామ్ ఆయిల్ పంటకు ఇబ్బంది లేదని, ఈ పంటకు కోతుల బెడద ఉండదని, అధికంగా కూలీలు అవసరం లేదని అన్నారు. ప్రజా ప్రతినిధులు విస్తృతంగా పర్యటిస్తూ పామ్ ఆయిల్ పంట సాగు అధికంగా జరిగేలా చూడాలని మంత్రి కోరారు. భూమి ఉన్న ప్రజా ప్రతినిధులు అంతా తప్పనిసరిగా పామాయిల్ పంట సాగు చేయాలని మంత్రి సూచించారు. ప్రతి ఒక్క రైతు అవకాశం ఉన్న మేర ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని మంత్రి కలెక్టర్ కు సూచించారు.

కార్యక్రమంలో పాల్గొన్న లిరాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,లి ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు ఎకరానికి ఖర్చులు పోగా లక్ష వరకు ఆదాయం వస్తుందని, దీనికి కోతుల బెడద ఉండదని, రైతుల వద్ద నుంచి ఆయిల్ పామ్ కొనుగోలు చేసేందుకు తిరుమల ఆయిల్ కెమికల్స్ కంపెనీ ద్వారా ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.

ప్రస్తుతం మనకు అవసరం ఉన్న తినే ఆయిల్ ను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని, దీనిని తగ్గించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తరించాలనే లక్ష్యంతో వ్యవసాయ శాఖ పనిచేస్తుందని , మన పెద్దపల్లి జిల్లాలో సైతం 45 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంటల సాగు జరగాలని అన్నారు.

మహాలక్ష్మి పథకం క్రింద మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేయడం ద్వారా ఆర్టీసీ సంస్థ బలోపేతం అవుతుందని, స్థానిక శాసన సభ్యుల డిమాండ్ మేరకు పెద్దపల్లిలో నూతన బస్సు డిపో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న లిరాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి క్రమ శిక్షణతో ఆర్థిక వ్యవస్థను గాడిలోకి తీసుకుని వస్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు విస్తరణ వంటి కార్యక్రమాలను అమలు చేశామని తెలిపారు.



ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం నిన్న లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో లక్ష రూపాయల వరకు రుణం ఉన్న దాదాపు 30 వేల మంది రైతులకు 150 కోట్లు మాఫీ చేశామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు వల్ల రైతు ఆదాయ వనరులు పెరుగుతాయని అన్నారు. రైతులు పండించిన పామ్ ఆయిల్ కొనుగోలు చేసి ఆయిల్ తయారు చేసేందుకు వీలుగా 24 ఎకరాల స్థలంలో 170 కోట్ల పెట్టుబడితో పా ఆయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని, దీని ద్వారా నేరుగా 200 మంది స్థానిక యువతకు ప్రత్యక్షంగా, 500 మంది యువతకు పరోక్షంగా ఉపాధి లభిస్తుందని అన్నారు.

వరి పంటకు సంబంధించి కూడా విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రైస్ బ్రాన్ ఆయిల్ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, 100 కోట్ల పెట్టుబడితో ప్రతి రోజు 300 టన్నుల ఆయిల్ తయారీ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు.

టెయిల్ ఎండ్ ప్రాంతాలకు శాశ్వతంగా సాగునీటి కష్టాలు తీర్చేందుకు పత్తి పాక రిజర్వాయర్ ఏర్పాటుకు సర్వే పనులు జరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న లిపెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ,లి రైతు రుణమాఫీ జరిగిన శుభ సందర్భంగా ఈ కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, రైతులను రుణ విముక్తులు చేయడానికి దృఢ నిశ్చయంతో పని చేసిన ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి 170 కోట్లతో నిర్మిస్తున్న పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కోరారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు ఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభమవుతున్న నేపథ్యంలో శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న లిపెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ,లి ఆయిల్ పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చని అన్నారు. రైతు ఎకరానికి లక్ష రూపాయల వరకు ఆదాయం ఆర్జించవచ్చని, తాను కూడా పామ్ ఆయిల్ పంట సాగు చేయడం జరుగుతుందని, రైతులంతా ముందుకు వచ్చి పామ్ ఆయిల్ సాగు చేయాలని అన్నారు. ఎస్సారెస్పీ డి83, డీ86 చివరి ఆయకట్టు సాగు నీరు సమస్య పరిష్కారం కోసం పత్తిపాక రిజర్వాయర్ నిర్మించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు టి.భాను ప్రసాద్ రావు, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, అదనపు కలెక్టర్ లు జే .అరుణ శ్రీ , జీ.వి. శ్యామ్ ప్రసాద్ లాల్, డిసిపి ఎం.చేతన , రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ సీఈఓ కేశవ్ కళ్యాణ్ కర్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్‌ను ప్రయివేట్ బిల్డింగ్ లోకి మార్చండి

**- ఎప్పుడు కుప్పకూలి పోతుందో తెలియని పరిస్థితుల్లో ఉన్న ఎస్సీ బాలుర కళాశాల హాస్టల్**

**- ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్**



**పెద్దపల్లి టౌన్ జూలై 19 అక్షరం న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బాలుర ఎస్సీ కళాశాల హాస్టల్ కు నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని అప్పటి వరకు ప్రయివేట్ బిల్డింగ్ లోకి మార్చాలని శుక్రవారం డీఎస్సీడీవో కి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్సీ ప్రభుత్వ బాలుర కళాశాల వసతిగృహం పూర్తిగా శిథిల వ్యవస్థలో ఉందని వర్షాలు కురిసే సమయంలో వర్షపు నీళ్లన్నీ విద్యార్థుల గదిలోకి ప్రవేశించి నిల్వ ఉంటున్నాయి మరియు గోడలు మొత్తం తడిగా మారి పైకప్పు పెచ్చులు ఊడిపోతున్న పరిస్థితి ఉందని ఏ సమయంలో కుప్పకూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు ఈ యొక్క సమస్యను వెంటనే గుర్తించి వారికి నూతన భవనం కట్టించే వరకు ప్రస్తుతం ప్రైవేటు బిల్డింగ్ అద్దెకు తీసుకుని ప్రైవేట్ బిల్డింగ్ లోనికి హాస్టల్ ను మార్చాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో జిల్లావ్యాప్తంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ గా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు గద్దల సిద్ధార్థ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం - ఎంపీ ఈటల రాజేందర్



**అక్షరంన్యూస్ జవహర్ నగర్:** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గత రెండు రోజుల కిందట వికలాంగుల కాలనీ ఆదర్శ్ నగర్ లో, వీధికుక్కల దాడిలో గాయపడి మృతిచెందిన బాలుని కుటుంబాన్ని పరామర్శించిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ జవహర్ నగర్ లో నివసించే ప్రజలు అనేక ప్రాంతాల నుండి రెండు లక్షలకు పైబడిన జనాభా ఈ ప్రాంతంలో నివసిస్తున్నారని వీరికి ఎటువంటి సమస్యలు వచ్చినా స్థానికంగా ఉన్న మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది పట్టించుకోకుండా పెడచెవిన పెడుతున్నారని ఎంపీ మండిపడ్డారు. జవహర్ నగర్ లో అసాంఘిక కార్యకలాపాలకు, మాదక ద్రవ్యాలకు అడ్డాగ మారిందని జవహర్ నగర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, సీఎం రేవంత్ రెడ్డి సామాజిక మాధ్యమంలో సానుభూతి తెలుపటమే తప్ప చేసిందేమీ లేదని ఈటల అన్నారు. జవహర్ నగర్ లోనే కాకుండా అనేక ప్రాంతాలలో వీధి కుక్కల బెడద ఎక్కువ అయిందని, ఈ విషయం పై, జిల్లా కలెక్టర్ తో చర్చించామని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని ఈటల అన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మధిర సీఐ మధు**



**ఖమ్మం/తల్లాడ జూలై 19 (అక్షరంన్యూస్):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర పోలీస్ సర్కిల్ ఇన్స్ పెక్టర్ మధు కోరారు. శుక్రవారం మధిర శివాలయం వద్ద పొంగి ప్రవహిస్తున్న వైరానాద్రి మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్ల తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయని ఆయన తెలిపారు. ప్రజలు చేపల వేటకు నదుల వద్దకు వెళ్ళవద్దన్నారు. యువత రీల్స్ చేసేందుకు నదుల వద్దకు, వాగుల వద్దకు వెళ్లటాన్ని నిషేధించినట్లు ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా వాగులు నదులు పొంగితే వెంటనే స్థానిక పోలీసులు గాని 100 గాని సమాచారం అందిస్తే తక్షణమే పోలీసు సిబ్బంది వస్తారని ఆయన తెలిపారు. మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా మాట్లాడుతూ శిధిలావస్థకు చేరిన గృహాల్లో ప్రజలు ఎవరు ఉండొద్దన్నారు. వర్షాలకు గోడలు నాని కూలే ప్రమాదం ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే పట్టణంలో 21 గృహాలను కోల్చాలని నోటీసులు అందించడం జరిగిందన్నారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోన ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పారుపల్లి విజయ్, ఎర్రగుంట రమేష్, సిద్ధంశెట్టి సందీప్ పాల్గొన్నారు.

## పరామర్శ



**ఓదెల పెద్దపల్లి జులై 19(అక్షరం న్యూస్) :** ఓదెల మాజీ సర్పంచి ఆకుల మహేందర్ తండ్రి ఆకుల సాంబయ్య మృతి చెందగా విషయం తెలుసుకొని మాజీ సర్పంచ్ నీ పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మృతి చెందిన ఆకుల సాంబయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి మాజీ జెడ్పిటిసి గంట రాములు దానికి రెడ్డి సతీష్ చింతం మొగిలి తీర్థాల కుమార్ బోయ సది బి నరేష్ శ్రీకాంత్ గౌడ్ తోపాటు పలువురు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సంతోష్



**నాగర్ కర్నూల్ జూలై 19(అక్షరం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సంతోష్ ఆకస్మికతనికి నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న ఆరోగ్య సేవలపై వైద్యాధికారి డాక్టర్ ఎం శివకుమార్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మాతా శిశు సంరక్షణ సేవలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అందుతున్న ఆరోగ్య సేవలు, ఇటీవల కురుస్తున్న వర్షాలకు కాలు అనుగుణంగా వచ్చే వ్యాధులపై శ్రద్ధ వహించి రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఆస్పత్రి ఆవరణలోని అన్ని గదులను పరిశీలించారు. తెలంగాణ డయాగ్నస్టిక్ లాబరేటరీ సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగి చికిత్సలకు అందిస్తున్న మందుల వివరాలను అడిగారు. గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీబీఎస్ఈ బోర్డు లో చొప్పదండి నవోదయ హైదరాబాద్ రీజియన్ లో మూడవ స్థానం




**చొప్పదండి /కరీంనగర్,జులై 19 (అక్షరం న్యూస్ ):** 2024- 2025 విద్యా సంస్థలకు గాను సీబీఎస్ఈ నవోదయ విద్యాలయ చొప్పదండి దక్షిణ భారతదేశంలో మూడవ స్థానం సాధించి రికార్డ్ సృష్టించిందని ప్రిన్సిపాల్ పీ.మంగతయారు తెలిపారు.జూన్ 24 తేదీ నుండి జూన్ 26వ తేదీ వరకు జరిగిన దక్షిణ భారతదేశ ప్రిన్సిపాల్ కాన్ఫరెన్స్ లో నవోదయ విద్యాలయ సమితి జాయింట్ కమిషనర్ అవార్డును ప్రిన్సిపాల్ పి మంగతాయారు కి బహుకరించారు. ఈ అవార్డు వచ్చేందుకు సహకరించిన అధ్యాపకులకు,సహకరించిన విద్యార్థుల, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు మరియు వెన్నంటి ఉండి ప్రతినిత్యం మమ్ములను ప్రోత్సహిస్తూ ముందుకు నడిపిస్తున్న విద్యాలయ చైర్మన్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఐఏఎస్ కి,ఇతర జిల్లా అధికారులకు, పాత్రికేయ మిత్రులకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.